విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 9 ఫిబ్రవరి 2026

# కూడేరు లో భూ తగాదా

# భార్యాభర్తల పై మరణాయుధాలతో దాడి

- ఆసుపత్రి పాలైన భూ బాధితులు
- భూమి తనదేనంటూ దౌర్జన్యంగా మహిళపై దాడికి పాల్పడ్డ ఫీల్డ్ అసిస్టెంట్
- అక్రమంగా భూమి లోకి చొరబడి మరణాలతో దాడి, బాధితులు ఆవేదన





కూడేరు, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)

కూడేరు మండల కూడేరు రెవెన్యూ లో తెదేపా సానుభూతిపరుల అరాచకాలు, భూ కబ్జాల పర్వం రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. పార్టీ పేరు చెప్పుకుంటూ తెదేపా జిల్లా స్థాయి నాయకులు మాకు అండగా ఉండారంటూ రెచ్చిపోయి దాడులకు తెగబడుతున్నట్లు బాధితుల వాపోయారు. ఇదిలా ఉండగా ఒక ప్రక్క ప్రభుత్వం భూ యాజమానులకు నూతన పాస్ పుస్తకాలపై రాజముద్ర తో కూడిన పాస్ పుస్తకాలు అందజేస్తామని పలు సమావేశాల్లో ఊదరగొడుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం అది జరగడం లేదు. దాంతో తెదేపా సానుభూతిపరుల భూములు తనవి కాకపోయినా సొంత భూ యాజమాన్యాలపైనే తిరుగుబాటు చేస్తూ దౌర్జన్యానికి దిగుతూ కబ్జాలకు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది. ఇలా ఉండగా కూడేరు మండలంలో ఎంతటి స్థాయి అధికారులైన మేము చెప్పినట్లు వినాల్సిందేనని తెదేపా సానుభూతిపరులు బహిరంగంగా ప్రగల్భాల పలుకుతూ విర్రవీగడంతో అధికారులను సైతం భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారము, దాంతో వచ్చిన సమస్య ఎందుకు లే అన్నట్టుగా మౌనం పాటిస్తున్నట్లు తెలుస్తోంది, అయితే కూడేరు మండల కేంద్రంలో కూడేరు గ్రామంలో తెదేపా సానుభూతిపరులకు అనుకూలంగా... మండలంలో భూ సమస్య తలెత్తినప్పుడు జరిగిన సమస్యలపై ఉన్నత అధికారులు మండల రెవెన్యూ అధికారులను నివేదికను కోరితే... ఉన్న స్థాయి అధికారులకే మస్కా కొట్టే విధంగా తప్పులు తడకగా నివేదికలు సమర్పించడం తెదేపా సానుభూతిపరులకు అనుకూలంగా న్యాయం చేయడం రెవెన్యూ అధికారులకు ఆనవాయితీగా మారింది.దాంతో అసలు సిసలైన నిజమైన భూ యాజమానులకు మాత్రం మండల తహశీల్దారు కార్యాలయంలో సరియైన న్యాయం జరగడం లేదని మండల వ్యాప్తంగా భూ బాధితులు వాపోతున్నారు. దాంతో యాజమాన్యులకు భద్రత కల్పిస్తామన్నా ప్రభుత్వ ఆశయాలు కాస్త పూర్తిగా నీరుగారి పోతున్నాయి. ఇదిలా ఉండగా కూడేరు గ్రామంలో సర్వే నంబర్ 461-2. విస్తీర్ణం 1.25 ఎకరాల భూమి 1964 లో రిజిస్టర్ అన్నదమ్ముల భాగ పరిష్కారాల ద్వారా దశాబ్దాల కాలం నుండి సంక్రమించిన భూమిని కదిరప్ప గారి వెంకటేశులు వెంకటేసులు , కల్పన కు తన ఆధీనంలో సాగు చేస్తున్న 1877 ఖాతా నంబరు గల భూమిని అదే కూడేరు గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ దౌర్జన్యంగా.... కదిరెప్ప గారి వెంకటేసులు, కల్పనల భూమిలోకి చొరబడి అక్రమ సాగుతో చీనీ మొక్కలు నాటడమే కాకుండా గట్లు మధ్య సమస్యగా మారి మా భూమిలో చెట్లు ఎలా నాటుతావంటు ప్రశ్నించిన కదిరప్ప గారి వెంకటేశులు కల్పన వారి కుటుంబ సభ్యులను కూడేరు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ వారి కుటుంబ సభ్యులు మూకుమ్మడిగా దాదాపుగా 8 మందికి పైగా కదిరప్ప గారి వెంకటేసులు కల్పన లపై దౌర్జన్యానికి దిగడమే కాకుండా విచక్షణారహితంగా దాడి చేయడంతో కదిరప్ప గారి వెంకటేశులు భార్య కల్పన అక్కడికి అక్కడే తీవ్ర గాయాలతో సొమ్మసిల్లిపోగా చికిత్స నిమిత్తం వారిని వెంటనే అనంతలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సర్వే నంబర్ 461 పొలంలో అక్కడే ఒక మహిళ అనేది కూడా చూడకుండా కదిరప్ప గారి వెంకటేశులు కల్పన లాపై (లక్ష్యం చేసుకుని) మరణాయుధాలు చేత భూనీ విచక్షణారహితంగా దాడి చేయడంతో ఏంటో అర్థం కావడం లేదని కల్పన వాపోయింది.కదిరప్ప గారి వెంకటేశులు కల్పనాలపై దాడి చేసిన భూ అక్రమాలకు కబ్జాలకు పాల్పడినా భూ అక్రమాలకు తెరలేపిన ఓంకార్, కదిరేష్, వెంకటేశులు శ్రీనివాసులు, రమేష బాబు,బోయ యోగేంద్ర అను వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులను కోరుతూ మీడియా ముందు ఆపోయారు

## 9న కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



పుట్టపర్తి, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)

సోమవారం ఉదయం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా "meekosam.ap.gov.in" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు.

అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. కలెక్టరేట్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## ఈరోజు కోడలు, రేపు అత్త



యాడికి, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)

మన సమాజం చాలా వేగంగా మారుతోంది. టెక్నాలజీ ముందుకు వెళ్తోంది, భవనాలు ఎత్తుకు పెరుగుతున్నాయి, కానీ మనుషుల హృదయాలు మాత్రం చిన్నవిగా మారుతున్నాయి. ఒకప్పుడు కుటుంబం అంటే ప్రేమ, అనుబంధం,త్యాగం, గౌరవం. నేడు అదే కుటుంబం స్వార్థం, అహంకారం, నిర్లక్ష్యం అనే పదాలతో నిర్వచించబడుతోంది. ఈ రోజు చాలా ఇళ్లలో అత్తమామలు తమ ఇంట్లోనే పరాయివాళ్లలా జీవిస్తున్నారు. కొన్నిచోట్ల కొంతమంది కోడళ్ళ మాటల వల్ల, కుటుంబ కలహాల వల్ల, తమ పిల్లలే తమ తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపిస్తున్నారు. ఇది మన సంస్కృతికి, మన విలువలకు తీరని అవమానం. గతంలో అక్కడక్కడ అత్తను చూసి కోడళ్లు భయపడేవారు, ప్రస్తుతం ఎక్కువ భాగం కోడళ్ళను చూసి అత్తలు భయపడుతున్నారు. అత్తమామలు తమ జీవితాన్ని తమ పిల్లల కోసం అర్పించినవారు. ఆకలి, కష్టం, బాధ అన్నీ భరిస్తూ పిల్లలను చదివించారు, పెద్దవాళ్లను చేశారు, ఇంటిని నిర్మించారు. అలాంటి వారు వృద్ధాప్యంలో ఒక ముద్ద బువ్వ, కొంచెం నీడ కోసం ఎదురు చూస్తుంటే, ఎంత దారుణం? నిజమే ప్రతి కోడలు చెడ్డది కాదు. ప్రతి కుటుంబంలో సమస్యలు సహజం, కానీ సమస్యలకు పరిష్కారం వెతకాలి, పెద్దలను బయటకు నెట్టివేయడం పరిష్కారం కాదు. ఈ రోజు కోడలు, రేపు అత్త అవుతుంది. ఈ రోజు అత్తమామలు బాధపడితే, రేపు మనకూ అదే గతి ఎదురవుతుంది. మన భారతీయ సంస్కృతిలో తల్లిదండ్రులను దేవతలతో సమానం అన్నారు. మాతృదేవోభవ, పితృదేవోభవ అని మన గ్రంథాలు బోధించాయి. అలాంటి సంస్కృతి కలిగిన దేశంలో వృద్ధాశ్రమాలు పెరుగుతున్నాయంటే, అది మన సమాజం నైతికంగా వెనక్కి పోతున్న సంకేతం. వృద్ధులు భారంగా కాదు, ఆశీర్వాదంగా చూడాలి. వారి అనుభవం కుటుంబానికి దీపంలాంటిది. వారు ఉన్న ఇంట్లో దేవుడు నివసిస్తాడని మన పెద్దలు చెప్పారు. కానీ నేడు ఆ దేవతలనే మనం ఇంటి నుంచి పంపిస్తున్నాం. మనకు ఒక విషయం గుర్తుండాలి, ఈ రోజు మనం పెద్దలను ఎలా చూసుకుంటామో, రేపు మన పిల్లలు మనల్ని అలాగే చూస్తారు. ఈ రోజు మనం చూపే నిర్లక్ష్యం, రేపు మనకే ప్రతిఫలం అవుతుంది. కాబట్టి కుటుంబం ప్రేమతో, గౌరవంతో, సహనంతో ఉండాలి. అత్తమామలు తల్లిదండ్రుల్లాంటివారు. వారిని గౌరవించడం మన ధర్మం. వృద్ధులను చూసుకోవడం బాధ్యత కాదు, అది మన మానవత్వానికి గుర్తు. వృద్ధులను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధి చెందిన సమాజం అవుతుంది

## 21 నుంచి గవిమఠం బ్రహ్మోత్సవాల పోస్టర్లు విడుదల



ఉరవకొండ, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)

కర్ణాటక సహా తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన ఉరవకొండ గవిమఠం చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్నాయి. 28వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాల పోస్టర్లు, బ్రోచర్లను శనివారం గవిమఠం ఆవరణలో పీఠాధిపతులు జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి, ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి, జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, మఠం ఇన్చార్జ్ సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున ప్రసాద్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 26న స్వామి వారి మహారథోత్సవం, 27న లంకాదహనం ఉంటాయన్నారు. కార్యక్రమంలో వీరశైవ సంఘం నాయకులు పాటిల్ నిరంజన్గౌడ్, పాటిల్ రాజశేఖర్, మఠం సిబ్బంది నారాయణస్వామి, గోపి, మధు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గవిమఠం చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్ సూచించారు. శనివారం ఉరవకొండ తహసీల్దార్ కార్యాలయంలో గవిమఠం బ్రహ్మోత్సవాలపై దేవదాయ శాఖ సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ అధ్యక్షతన అధికారులతో జరిగిన సమీక్షలో ఆర్డీఓ మాట్లాడారు. మహారథోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని, ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలూ తీసుకోవాలని ఆదేశించారు.

## మన డబ్బులు - మన లెక్కలు కార్యక్రమం

- స్వయం సహాయక సంఘాలకు అవగాహన రుణాల పంపిణీ
- ముఖ్య అతిథులుగా విచ్చేయున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ
- కార్యక్రమం విజయవంతం చేయండి మండల కన్వీనర్



ఆత్మకూరు, ఫిబ్రవరి 8 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం 09-02-2026 తేదీ న ఉదయం 9-00 గంటలకు "మన డబ్బులు-- మన లెక్కలు" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన సభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ హాజరై స్వయం సహాయక సంఘ సభ్యులకు అవగాహన కార్యక్రమం మరియు రుణాల పంపిణీ చేయడం జరుగుతున్నది.కావున ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన స్వయం సహాయక సంఘ సభ్యులు తెలుగుదేశం పార్టీ మహిళ నాయకులు సీనియర్ నాయకులు పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు నాయకులు కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు తెలియజేశారు

